# MASTER C.V.V.

**B.R.T.R. Yoga Samacharam No. 4-08**

Editor : ***P.S.R. Sarma***

Associate Editors :

***R. Krishna Murthy, J. Narayana Murthy***

## CONTENTS

ఎడిటోరియల్ ................................................ 2

యోగ స్కూల్ – ఒంగోలు, థియరి నోట్స్ .................. 3

The Yoga School of Kumbakonam ........................ 8

సత్యయోగ సాధక మండలి, తెనాలి ........................ 17

Make 'me' fit in this 'life' ...................................... 20

మే కాన్ఫరెన్స్ రిపోర్ట్, యోగా స్కూలు, పిడుగురాళ్ళ ...... 23

May Call Day Celebrations, 2008, VJA ............... 24

సిరొంచ (మహారాష్ట్ర) లో మార్చి 2008 ఈక్వినాక్సు

ప్రార్థనల సమావేశాల సమాచారము ....................... 30

MTA Letters ........................................................ 36

Regular Subscribers - 2008 ................................ 48



C.V.V. (March).p65 Shreesai Graphics Finals 1

## EDITORIAL

జర్నలు కుంటుపడకుండా నడపగల్గిన ఆర్థిక స్థితికి చేరుకున్న కారణంగా కార్పస్ ఫండ్ నిధుల వసూళ్ళు నిలిపి వేయడమైనది. ఇక ముందు ఎవరైనా ఆర్థిక సహాయం అందించిన యెడల దానిని పుస్తక ప్రచురణకు వినియోగించగలము. ఇంతవరకు సహాయము అందించిన దాతలకు కృతజ్ఞతలు తెలియజేయుచున్నాము.

**– ఎడిటరు**

# యోగ నోట్స్

## యోగస్కూలు, ఒంగోలు

### ప్రాణశక్తి - రాకడ - పోకడ

సాధనలో ఇప్పుడు శారీరక చలనముల అవసరము లేదు. మానవునికి, ఫిజికల్ (స్థూల) యాస్ట్రల్, మెంటల్ ఇలా ఒకదానిపై నొకటి ఏడు కోశములు (శరీరము) న్నవి. మొదట అన్నింటికి పైనునున్న కోశము ప్రాణశక్తిని గ్రహించును. దానిని తన క్రిందనున్న శరీరమునకు అందించును. ఈ విధంగా ప్రాణశక్తి క్రమముగా పైన కల శరీరముల నుండి ప్రయాణించును. చివరకు, యాస్ట్రల్ బాడి, మెంటల్ బాడి నుండి ప్రాణశక్తిని గ్రహించి స్థూల శరీరమున కందించును. ఈ ప్రాణశక్తి భౌతిక శరీరములోని లోపముల సవరణకై వినియోగింపబడును. ఇంకను అధికముగా నున్న శక్తిని (Surplus Energy) యాస్ట్రల్ బాడికి ఆ శరీరములోని లోపముల సవరణకై అందచేయబడును. ఈ రకంగా యాస్ట్రల్ వర్కింగ్ జరుగునపుడు, సాధకునకు అనేకమగు రంగులు (వర్ణములు) రూపములు కనబడును. ఆ తరువాత జరిగేది మెంటల్ వర్కింగ్. మానసిక శరీరములో వర్కింగు జరుగునపుడు ధారా ప్రవాహముగా ఆలోచనలు కలుగును. యాస్ట్రల్ శరీరమునకు సంబంధించిన సుఖసంతోషములను త్యాగము చేయుటకు సిద్ధమైనపుడే మెంటల్ వర్కింగ్ జరుగును. ఇట్లే మానసికమైన వర్కింగ్ లేక ఆలోచనలను



C.V.V. (March).p65 Shreesai Graphics Finals 2

త్యజించుటకు సిద్ధమైనపుడు బుద్ధిక్ వర్కు ప్రారంభమగును. ఈ వర్కింగ్ పూర్తి ఐన సాధకులలో యుక్తాయుక్త విచక్షణ జ్ఞానము ఉన్నత స్థితిలో పనిచేయును. వీరిలో ఉత్తమమైన ఆలోచనలు, ఉన్నతమైన జ్ఞానము పనిచేయుట వలన "గురుతత్వము" బోధపడును. బౌద్ధిక ప్రేరణ వలన గురువు యొక్క సత్యస్వరూపము (నిజతత్వము) బుద్ధికి అందును, సాధకుడు ఈ స్థితికి చేరువరకు, తన గురువు గారందించు, సూచనలను, మార్గ నిర్దేశమును, తు.చ. తప్పక ఆచరించుట మిక్కిలి క్షేమకరము.

మనము గ్రహించు ప్రాణశక్తి భౌతిక శరీర అవయవ చలనములకు మాత్రమే వినియోగమపడిన ఎడల ఆ శక్తి నిరుపయోగమైనట్లే. సాధన వలన మనకు తెలియకుండగనే కొన్ని శక్తులు సంక్రమించును. శక్తి సద్వినియోగము కానిచో దాని ప్రయోజనమేమి? మనలో ప్రవేశించు శక్తి, మూలాధారాది కేంద్రములలో పనిచేసి, వాటిని సవరించి మనలను గమ్యమునకు చేర్చవలెను. అదే మన పరమావధి.

ఇతరులకు ట్రీట్‌మెంట్ ఇచ్చినపుడు, ఇచ్చిన వాని శక్తి ఖర్చయి శరీర ఆరోగ్యము కుంటుపడుతుందా? లేదా? అనేది కొన్ని ప్రత్యేక పరిస్థితులపై ఆధారపడి ఉంటుంది. వర్కింగ్ రెండు రకములుగా ఉంటుంది. ఒకటి న్యూ డైరెక్టు లైను వర్కింగ్, రెండవది కాస్మిక్ వర్కింగ్ (సృష్టి ధర్మము లేక విధి విధానము ప్రకారము జరిగేది.) మన యోగము సిద్ధించేవరకు,

మానవులలో జరిగే పరిణామములు సృష్టిధర్మము ననుసరించి జరుగును. మనము వానిని గౌరవించాలి. వానిని పాటిస్తూనే, వాని వలన వీలైనంత లబ్ధి పొందాలి. ఈ సూత్రములలో ఏవి మన యోగమునకు అనుకూలములు. ఏవి కావు. ఒక్కొక్క పరిస్థితిలో మనము ఈ రెంటిలో దేనిని అనుసరించాలి, అనే విషయాన్ని మనము మాస్టర్ గారికే వదలివేయటం మంచిది.

ట్రీట్‌మెంట్ విధానములో ఒక ప్రమాదమున్నది. రెండు మూడు సందర్భములలో ట్రీట్‌మెంట్ సఫలమైనపుడు, ఆ సాధకుని మనస్తత్వములో మార్పు వస్తుంది. తాను యోగ విధానములో రోగనివారణ చేయగల ప్రజ్ఞావంతుడైనానని, ఉత్సాహము ఉరకలేస్తుంది. గర్వము పెరుగుతుంది. 'అహం' ముందుకొస్తుంది. ఆ తరువాత ట్రీట్‌మెంట్ ఇచ్చేటప్పుడు, ఫలితమును మాస్టర్ గారికి వదలివేయకుండ, రోగికి, ఆరోగ్యము తప్పక కలగాలని రోగము నయము కావాలి అని ఆసక్తి సంకల్పము తీవ్రంగా వానిలో పనిచేయటం జరిగినట్లయితే ఫలితం అనుకూలంగా ఉండవచ్చును. కాని ఇలాంటి సందర్భములలో ఇచ్చేవాని స్వశక్తి ఖర్చు చేయటం జరుగుతుంది. శారీరక బాధలు అనారోగ్యము సంభవింపవచ్చును. శక్తి క్షీణత కలుగును. అలా కాకుండా, ఫలితమును గురించి ఏమాత్రము ఆలోచించక, తాను సాక్షీమాత్రునిగా నుండి, అంతా మాస్టర్ గారి సంకల్పమునకు వదలివేసి, తాను కర్తననే భావము లేకుండా ట్రీట్‌మెంట్ ఇస్తే, ఈ చిక్కు రాదు.



C.V.V. (March).p65 Shreesai Graphics Finals 3

సృష్టి ధర్మము మరొకటున్నది. ప్రాణశక్తి ఇతరులకు సంక్రమింప చేయాలంటే ఇచ్చేవాడు, గ్రహించేవాడు పరస్పరము సహకార భావముతో ఉండాలి. శక్తిని గ్రహించే వానికి, ప్రాణశక్తిని అందించే వారి ఎడల భక్తిశ్రద్ధలు గురుత్వము ఉండాలి. ఇద్దరి మానసిక స్థితులు అన్యోన్యంగా ఉండాలి. నా యందు నీకు (సాధకునకు) భక్తిశ్రద్ధలు, నమ్మకము, గురుత్వము లేనిచో, నేను శక్తి ప్రసారము చేసినను, అది నీ మానసిక విముఖత్వము వలన వెనుకకు తిరిగి వచ్చి (రిటార్టయి) నన్నే చేరును. ఈ విషయము నీకు, నాకు కూడా తెలుస్తుంటుంది. నీవు ఎంతగా గ్రేస్‌ను గ్రహించకలవో అంత మేర ప్రాణశక్తిని సరఫరా చేయుటమే నేను చేయకలిగేది. ట్రీట్‌మెంట్ విధానములోను ఈ సూత్రము పని చేయును. ట్రీట్‌మెంట్, విధానములో ట్రీట్‌మెంట్ ఇచ్చే సాధకునిలో, తాను ట్రీట్ చేయటం వల్ల, తన ఆరోగ్యము చెడిపోవునేమో అని, ప్రాణ సంకటము కలుగునేమో అని ఇసుమంతయు భయ సందేహములుండరాదు. బాధితుని ఎడ జాలి, కరుణ కలగాలి. ఇతరులకు మేలు కలిగే ఎడల, తాను కొంత బాధపడటానికి కూడా సంతోషముగా సిద్ధపడియుండాలి. ట్రీట్‌మెంట్ అడిగిన వారికెల్ల ఇవ్వటమేనా? అలా కాదు. ఉదాహరణకు ఎన్నో కుటుంబాలను నాశనము చేసిన ఒక విలాస పురుషుడు, తన దుశ్చేష్టల వలన సుఖవ్యాధుల పాలై నీ వద్దకు ట్రీట్‌మెంట్ కొరకు వచ్చినాడను కొనుము. వానిపై జాలిపడి ట్రీట్‌మెంటు ఇచ్చి

రోగనివారణ చేస్తే జరిగేదేమిటి? అతడు ఆరోగ్యవంతుడై మరికొన్ని కుటుంబాలను నాశనము చేయటానికి నీవు సహకరించినట్లే కదా? కనుక అపాత్రదానమెలా కూడదో, అర్హత లేనివానిని ట్రీట్ చేయటం కూడా అంతే!

ట్రీట్‌మెంట్ విధానములో రోగనివారణ జరిగే పద్ధతి ఇలాగుంటుంది. మీరు ట్రీట్‌మెంట్ సంకల్పించి ప్రారంభింపగనే, ఆ సంకల్పము నన్ను చేరుతుంది. ఎవరు ఎవరికి ఎందు నిమిత్తము ట్రీట్‌మెంట్ ఇస్తున్నారనే విషయానికి సంబంధము లేకుండా ఆ సంకల్పము ముందు నా యాస్ట్రల్‌కు చేరి, తరువాత నా ఫిజికల్‌లోని కుండలినికి అందుతుంది. నా కుండలిని దానిని గ్రహించి, ప్రతిగా బింబ ప్రతిబింబ న్యాయముగా, ప్రాణశక్తిని విడుదల చేయును. ఈ శక్తి ట్రీట్‌మెంట్ ఇచ్చు సాధకుని కుండలినిని చేరి ప్రతిఫలించి బాధితునిలో ప్రవేశించి, వాని రోగముని నివారించును.

యోగం ఇంకా ఎంత కాలానికి సిద్ధిస్తుంది? ఈ విషయము ఒక సంఘటన ద్వారా తెలియచేస్తాను. ఒకప్పుడు శ్రీకృష్ణ ప్రతిరూపమైన గౌరాంగ మహా ప్రభువు చుట్టు శిష్యులు, భక్తులు కూడి యున్నారు. భక్తి పారవశ్యములో మునిగి, గురువు గారినే చూస్తూ తన్మయత్వములో ఉన్నారు. ప్రభువు ఒక్కొక్కరిని చేరపిలిచి, వాని పుట్టు పూర్వోత్తరములు చెప్పి, వాడు తరించటానికి ఇంకా ఎన్ని జన్మలు తీసికొనాలో వివరించసాగాడు. ఈ క్రమంలో అందరు ఐపోగా ఒక్కరు మిగిలిపోయాడు. అతడు ప్రభువుల యెడ మిక్కిలి భక్తిశ్రద్ధలు



C.V.V. (March).p65 Shreesai Graphics Finals 4

కలవాడు. అక్కడనున్న వారిలో ఒకరు “స్వామీ! వీని సంగతేమిటి” అని అడిగాడు. వారు నవ్వుతూ” వాడొక మూర్ఖుడు. వాడు తరించాలంటే ఆ చింతచెట్టుకు ఎన్ని ఆకులున్నవో అన్ని జన్మలు తీసికొనవలసి ఉంటుంది. అప్పుడు మాత్రమే నేను వానికి ముక్తి ప్రసాదిస్తాను” అని చెప్పారట. ఆ శిష్యుడు ఇది విని ఏమాత్రము చలించక మిక్కిలి సంతోషముతో ‘ప్రభువా! అన్ని జన్మల తరువాతనైనా మీరు నాకు ముక్తి ప్రసాదిస్తామన్నారు కదా! నాకది చాలు అని వినయంగా విన్నవించుకున్నాడట. సాధకునికి ఇలాంటి దృక్పథముండాలి. ఎంత త్వరగా నీవు ముక్తిని పొందగలవు అనేది నీ మీదనే ఆధారపడి యున్నది. ఒక ఆదర్శ సాధకునిగా, నీకు ఇవ్వబడిన మార్గదర్శక సూత్రములను నీవు చక్కగా పాటించకలిగితే మరుక్షణమే నీ జజన్మ సఫలమౌతుంది. మరి నీవు అలా నడచు కొనగలవా? అలా సాధన చేయగలవా? అది అసాధ్యమని నాకు తెలుసు. నా సంగతైనా ఇంతే!

## కుంభకోణము యోగస్కూలు

“ఈ వ్యాసము యొక్క ఆంగ్ల మూలము, 1983, ఫిబ్రవరి “మణిమంజరి” (సాహిత్య, యోగ పరిశోధన షాణ్మాసిక పత్రిక)లో ప్రకటింపబడినది. ఆ పత్రిక సంపాదకులు శ్రీ వేటూరి ఆనందమూర్తి గారి ఆమోదముతో, దీని తెలుగు అనువాదమును పాఠకుల కందించుచున్నాము. వారికి మా కృతజ్ఞతలు.”

**– సంపాదకుడు**

# కుంభకోణము యోగస్కూలు

"మణిమంజరి"లో మాస్టర్ సి.వి.వి. గారి యోగమునకు సంబంధించిన వ్యాసములను ప్రకటించవలసినదిగా పాఠకులు పదేపదే కోరుచున్నందున, వారి అభ్యర్థనను మన్నించి, 'కుంభకోణం యోగస్కూలు' అనే వ్యాసమును ఇపుడు ప్రకటించుచున్నాము. ఈ వ్యాస రచయిత ఎవరో ఇదమిత్థముగా తెలియకున్నను దీనిని వ్రాసినది మద్రాసు ప్రెసిడెన్సీ కాలేజి ప్రొఫెసర్ కీ॥శే॥ పోతరాజ నరసింహం గారని మా అభిప్రాయము.

***ఎడిటర్ – మణిమంజరి***

మాస్టర్ సి.వి.వి.గారిని గురించి, వారు స్థాపించిన యోగాన్ని గురించి తెలిసికొనే ముందు కాక భుజందర్ నాడి, ధృవనాడి – వీనిని గురించి ప్రస్తావించుట సందర్భోచితంగా ఉంటుంది. అన్ని నాడి గ్రంథములవలెనే, ఈ రెండును మానవుల జీవిత వివరాలను, భవిష్యత్ సంఘటనలను, తెలియచేయు జ్యోతిష గ్రంథములు. అలా తెలుపబడే విషయాలు ఎంతవరకు విశ్వసనీయములు అనే విషయము అప్రస్తుతము.

ఈ నాడి 'మూలప్రతి' (original) కాక భుజందర్ నాడి ఎప్పుడు వ్రాయబడినదో సరిగా తెలియదు. అయినా ఇది కలియుగ ప్రారంభమున క్రీ.పూ. మూడు వేల నాటిదని తెలియ వచ్చుచున్నది. ఈ మూల ప్రతి అలభ్యము. బహుశా కలియుగాది 1000 సం॥లు, అనగా క్రీ.పూ. 2102లో మూలమునకు నకలు



C.V.V. (March).p65 5 Shreesai Graphics Finals

వ్రాయబడినది. ఈ గ్రంథము ప్రాచీన తమిళభాషలో వ్రాయబడి, కాక భుజందర్ రుషికి, 8వ వశిష్టునికి మధ్య జరిగిన సంభాషణ రూపములో నున్నది. దీనినిబట్టి కాక భుజందర్ అంతకుముందు ఏడుగురు వశిష్ఠులకు గురువుగా నున్నట్లు మనము గ్రహింపవచ్చును. ఈ నాడి ఆవిర్భావమును గురించిన వివరములు, ఈ గ్రంథము నందే కలవు. ఒకానొకప్పుడు కాక భుజందర్ బ్రహ్మమును చేరుటకు ప్రయత్నించెను. ఈ మహాప్రస్తానములో వారు ఊర్ధ్వగామియై మహా పరనిర్వాణ ఇత్యాది ఏడు ఘట్టములు (ప్లేన్స్) దాటిన తరువాత ఒక అభేద్యమైన కుడ్యము (Adamentine Wall) అవరోధముగా నిలచియున్నందున, ముందుకు సాగ లేకపోయిరి. తన ప్రయత్నము విఫలమగుటచే కాక భుజందర్ నిరాశ, నిస్పృహలకు లోనై దుఃఖింపసాగెను. దీనికి ప్రతిచర్యగా, గోడ అవతల వైపు నుండి వారికి కొన్ని శబ్దములు వినిపించెను. వాని భావమును ఆయన గ్రహింప కలిగెను." నీవు బ్రహ్మమును దర్శించుటకు కాలమాసన్నము కాలేదు. 27 చతుర్యుగములు గడచిన పిదప 28వ మహాయుగములో ప్రధమ కలియుగములో ఆదిబ్రహ్మము మానవ రూపములో కుడంతై క్షేత్రములో (కుంభ కోణములో) జన్మించినపుడు నీకు ఆ అవకాశము లభింపగలదు. బ్రహ్మము కుంభకోణములో కావేరి నదీతీరాన, భగవద్ఘట్టము దగ్గర, కంచి కామ కోటిపీఠమునకు, తూర్పున జన్మించును." ఆ ప్రభువు జనన కాల గ్రహ స్థితులు కూడా ఈ నాడి యందు

పేర్కొనబడినవి. ఈ వివరములను బట్టి, కుంభకోణములో జన్మించి నూతన యోగమును స్థాపించినది. 'కాకర్' తెలియచేసిన మాస్టర్ సి.వి.వి. యే అని గ్రహింపనగును.

కాక భుజందర్ నాడి మద్రాసు ప్రెసిడెన్సీలో తమిళములో తమిళ భాషలో లభ్యమగుచున్నది. ఈ నాడికి ఒక ప్రత్యేకత ఉన్నది. ఇది జాతకుని జీవిత సంఘటనలను, అనేక వివరములతో పూసగుచ్చినట్లు తెలియచేయును. మామూలు జ్యోతిష్కులు ఇలా చెప్పలేరు. ఉదా : జాతకుని జన్మస్థలము, పేరు, సరియైన జనన కాలము, వృత్తి, గుణగణములు మొదలగు సూక్ష్మ వివరములు పొల్లుపోకుండా ఇవ్వబడినవి. ఈ నాడి ముఖ్య లక్ష్యము, మాస్టర్ సి.వి.వి. గారి నూతన యోగ రహస్య వివరణగా కనబడుచున్నది. ఈ యోగములో చేరిన మీడియముల జాతకములను, ఈ నాడి ఎంతో వివరముగా వారి జీవిత సంఘటనలను యధాతథంగా వెలువరించింది. ఈ నాడి తన కారుని విజ్ఞానఖని అనవచ్చును. ఆ జ్ఞానము, మానవాతీతము, సమగ్రము, సంపూర్ణముగా తోచును. ఈ నాడి ప్రాచీన తమిళములో వ్రాయబడినను అక్కడక్కడ కన్నడ, తెలుగు, హిందుస్తానీ భాషా పదములున్నవి. మిక్కుటముగా ఆంగ్ల భాషా పదములు కనబడును. మరియును, మాస్టర్‌గారు మీడియముల చేత ప్రాక్టీసు చేయించిన, అనేక కోర్సుల నామములు తమిళ ఛందస్సులో పేర్కొనబడినవి. నూతన యోగములోని కోర్సులలోని నామములు (ప్రేయర్స్) ముఖ్యముగా ఆంగ్లము



C.V.V. (March).p65 Shreesai Graphics Finals 6

లోను (శబ్ద ప్రాధాన్యత కలిగి) కొన్ని సంస్కృతములోను ఉన్నవి. ఎప్పుడో అతి ప్రాచీన కాలములో వ్రాయబడిన ఈ నాడిలో గత కొన్ని శతాబ్దముల నాటి ఆంగ్ల భాషాపదము లుండుట, విమర్శకులను అబ్బుర పరచుచున్నది. అదే విధంగా ఈ నాడి నిజాయితీని గురించి శంకకు ఆస్కారమిచ్చుచున్నది. అయిన నేమి, ఈ నాడి తెలిపిన విషయములు సత్యములుగనే యున్నవి. ఇది మాస్టర్ గారి గొప్పతనమును కొంతవరకు తెలుపుచున్నది. మాస్టర్‌గారు సాక్షాత్తు బ్రహ్మమేనని, సృష్టికర్తయని తెలియచేసినది.

## ధృవనాడి

ధృవనాడిలో మాస్టర్‌గారి జాతకము అద్భుతముగా వర్ణింపబడినది. క్రీ.శ. 500 నాటి "సత్యాచార్యులు" ఈ నాడికర్త. క్రీ.శ. ఆరు వందల నాట జీవించి గణుతికెక్కిన 'బృహజ్జాతక' రచయిత వరాహమిహిరుడు, సత్యాచార్యుని పేర్కొనినాడు ధృవనాడి మాస్టర్ గారిని గురించి ఇట్లు వివరించింది.

మాస్టర్ సి.వి.వి. 1868, ఆగస్టు నాల్గవ తేదీన తంజావూరు జిల్లాలోని కుంభకోణములో జన్మించును. ఈ పిల్లవాడు బ్రహ్మపదము నుండి దిగివచ్చిన విరాట్ స్వరూపుడని, మహాత్ముడని, భూమండలముపై భవిష్యత్తులో నూతన యోగమును స్థాపించి, తద్వారా నూతన సృష్టి పరిణామ కర్తయగునని, అందుకొరకే మానవునిగా అవతరించెనని ఎవరూ హింపగలరు! వీరు శైవమతాను యాయులైన నియోగి బ్రాహ్మణ

వంశము నందు జన్మించిరి. వీరు, ఇరువైపుల నదీ ప్రవాహము కలిగి, అనేక దేవాలయములకు నిలయమై, అనేక వర్ణములు, సంస్కృతులకు ఆలవాలమైన కుంభకోణము పట్టణములో తండ్రి గారింట జననమొందిరి. గతజన్మలో వీరు యోగి, విరాట్స మానుడు. ఇతడు తరువాత కాలములో తన ద్వితీయ కళత్రము ద్వారా, బ్రహ్మలోక వృత్తాంతమును తెలిసికొనును. ఇంతవరకు ఎవ్వరును కని విని ఎరుగని నూతన యోగమును అభ్యసించును. (ప్రాక్టీసు చేయును). కాలానుగుణ్యముగా నూతన యోగమును స్థాపించి, అనుసరించు ఈ యోగమును 'భృక్తయోగ' మందురు. ఈ మహాత్ముని కనుసన్నలలోనే, గ్రహములు తమ విధులు నిర్వర్తించును. వీరు బ్రహ్మాంశ సంభూతులు. మహాత్ములు. బ్రహ్మసమానులు. భక్తిశ్రద్ధలతో వినయ విధేయతలతో తనకు నమస్కరించు వారిని, తనతో సమానునిగా నొనర్చును. తన నూతన యోగము ద్వారా వీరు జరామరణములను జయించు బ్రహ్మలోకముపై అదుపాజ్ఞలు కలవాడు.

'కాకర్‌నాడి' ఈ జాతకుని నూతన, సృష్టి బ్రహ్మగా వర్ణించుచున్నది. కలియుగాది 5011 సం॥లో 'హాలీ' తోకచుక్క ఆగమనమును గురించి ఈ నాడి తెలిపియున్నది. ఈ సమయము మాస్టర్ గారు తన 42వ ఏట, 1910 మే 29వ తేదీన కుంభకోణములో నూతన యోగారంభము చేసిన సమయమునకు సరిపోవు చున్నది. ఈ యోగము పేరు "భృక్తరహిత తారక రాజయోగము" 1922 జనవరి 11వ



C.V.V. (March).p65 Shreesai Graphics Finals 7

తేదీవరకు అనగా యోగారంభమైనదాది 12 సం॥ల వరకు మీడియములకు యోగ సాధన కొరకు "కోర్సులు" ఇవ్వబడును. ఈ 12 సంవత్సరములలో 16 జనరల్ కాల్స్ (యోగ సమావేశములు) జరిగెను. ఈ సమావేశములలో మాస్టర్ గారు మీడియములచే కోర్సులు (స్పెషల్ ప్రేయర్స్) సాధన చేయించెడి వారు. యోగ సాధనకు సంబంధించిన సూచనలు చేసేవారు. ఈ జనరల్ కాల్స్ సామాన్యముగా కుంభకోణము నందలి యోగ స్కూలు ఆవరణలో జరుగుచుండెడివి. 1917లో కొంతకాలము వారు మద్రాసులోనే ఉండి, ఆ పట్టణములోని మీడియములచే యోగసాధన చేయించారు. 1910–1922 ఈ మధ్యకాలములో 752 మంది మీడియములకు 'ఇనిషియేషన్' (యోగదీక్ష) ఇచ్చారు. యోగ స్కూలు ప్రారంభమైనదాది 1922 జనవరి 31 వరకు యోగములో చేరిన మీడియములను ఒలిడియర్ గ్రూప్‌గా వ్యవహరించిరి. ఆ తరువాత మీడియములను యోగములో చేర్చుకొనలేదు. ఐనను మరి ముగ్గురికి ఆ తేది తరువాత దీక్షనొసగినను వారిని మీడియములుగా కాక మాస్టర్స్ లింకు అను వర్గముగా వ్యవహరించిరి. మాస్టర్ గారు మీడియములందరికి చివరిగా తాను, వారిచే చేయించిన ఒలిడియర్–3 కోర్సును (ప్రార్ధనను) మళ్లీ తాను చెప్పేవరకు ప్రాక్టీస్ చేయుచుండవలసినదని ఆదేశించిరి. 1922 మే, 12వ తేదీన మాస్టర్‌గారు 'ఈథర్'ను తాను మొదలిడిన యోగ కార్యక్రమమును కొనసాగించి సిద్ధింపచేయుమని ఆజ్ఞాపించి,

తన పాంచభౌతిక శరీరమును విసర్జించిరి. మళ్లీ ఎపుడు సలహాలు ఇచ్చేది, తాను భూమిపైకి ఎప్పుడు తిరిగివచ్చేది, వారే ముందుగా మనకు తెలియ చేయుదురు. పైన చెప్పిన విషయము లన్నింటిని 'కాకర్‌నాడి' తమిళ పద్యములలో విశదీకరించినది. మరియు, ఈ జాతకుడు తాను జన్మించిన 54 సంవత్సరముల పిదప, గ్రహముల ప్రభావము వీరిపై ఉండదని కూడ తెలుపబడింది. యోగము ఎప్పుడు సిద్ధించును? అనే ప్రశ్నకు జవాబుగా మాస్టర్‌గారే మనకు కొన్ని సూచనలను ఇచ్చి యున్నారు. "చంద్రగ్రహములో కొన్ని మార్పులు జరుగును. మాస్టరు గారు భూమికి తిరిగి వచ్చేముందు ఒక కామెట్ (తోకచుక్క) కనబడును. ఇది 'నెప్ట్యూన్' గ్రహము వద్ద కనబడును. ఈ సమయమున మీడియము లందరు సమావేశము కావలెను. కామెట్ రాకకు సూచనగా మీడియముల కుండలినుల యందు మాస్టర్ గారు జ్యోతి రూపముగా విరాజిల్లి దివ్యకాంతులను ఎగజిమ్మును. కామెట్‌లో మీడియములు మాస్టర్‌గారి తేజోరూపమును దర్శించెదరు. యోగము సిద్ధించుటకు ముందు తరచుగా భూకంపములు వచ్చి భూగోళము స్వరూపము మారును. తరచు వచ్చు భూకంపముల తీవ్రత వలన, భూమిలో అనేక మార్పులు సంభవించి దిన ప్రమాణము 24 గం॥ల నుండి 30 గం॥లకు పెరుగును. గ్రహస్థితులు మారును. విశ్వాంతరాళములో కూడ కొన్ని మార్పులు జరుగగలవు. భూమి అక్షము మార్పుకు లోనగును. సముద్రములలో నూతనముగా



C.V.V. (March).p65 Shreesai Graphics Finals 8

భూ ఖండములు పై కుబుకును. మాస్టర్ గారి వర్కు పూర్తి యగుటకు ముందు, మీడియముల మనోనేత్రములకు దివ్యకాంతి గోచరించును. అంతర్ దృష్టి ఏర్పడును మెరుపు వలె జ్ఞానము లభించును. ఆ తరువాత నాదము వినబడును. ఇవన్నియు జరుగువరకు మీడియములు మౌనము పాటించి, యోగ సిద్ధికొరకు వేచి యుండవలసినదే. పై మార్పులన్నీ జరిగిన పిదప భూమి స్వయం ప్రకాశతత్వమును పొందును. అప్పుడు భూమి చుట్టు తిరుగు చంద్రులు (గ్రహములు) ఇద్దరగుదురు. ప్రస్తుత చంద్రగ్రహమునకు తోడు శుక్రగ్రహము కూడ భూమికి మరియొక చంద్రునిగా మారును.

ఈ నాడిలో, 1873 సం॥లో న్యూయార్కు నగరములో కల్నల్ ఆల్‌కాట్ మేడమ్ బ్లావెట్‌స్కీలు స్థాపించిన థియోసాఫికల్ సొసైటీని (దివ్యజ్ఞాన సమాజమును) గురించి కూడా వ్రాయబడి యున్నది. ఈ సమాజమునకు ప్రముఖ సేవలందించిన మిసెస్ యానిబిసెంట్‌ను గురించి లెడ్‌బీటర్‌ను గురించి కూడా ప్రస్తావించబడినది. ఈ సమాజ సభ్యులు తమ ఆధ్యాత్మిక ఉన్నతి కొరకు మాస్టర్ సి.వి.వి. గారి యోగములో చేరెదరని తెలుప బడింది. ఇదే విధంగా ఉత్తర హిందుస్తాన్‌లో వ్యాప్తిలోనున్న 'శుద్ధధర్మ మండలము'ను గురించి 'ఆర్డర్ ఆఫ్ ది స్టార్' అను సంస్థను గురించి కూడా ఇందు వివరింపబడినది. కాక భుజండర్ నాడి మన నూతన యోగమును గురించిన వివరములనే కాక, సంగీత శాస్త్ర చిహ్నములు (సింబల్స్)

భారతదేశ శాస్త్రీయ రాగములు మృదంగ దరువులు మొదలగు సాంకేతిక విషయములను గూడ తెలియచేయుచున్నది. మరియు భవిష్యత్తులో, ఒకానొక రోజున అర్ధరాత్రి సమయమున మాస్టర్‌గారు క్రిందికి దిగి వచ్చెదరని, వారి రాకకు సంబంధించిన వివరములు ముందుగా మీడియములకు తెలుపబడునని వ్రాయబడినది. ఈ సందర్భములో నాడి కారుడు వ్యంగ్యముగా ఇలా అంటున్నారు. "స్వామీ! మీరు అర్ధరాత్రి సమయమున భూమిపై అవతరించటానికి కారణమేమి? ప్రపంచములోని మానవులు పాపాత్ములు కనుక, నడిఝామున వస్తే వారెవరు మిమ్ములను చూడకూడదనే కదా". ఈ విధంగా కాక భుజండర్ నాడి కారుడు మాస్టర్‌గారి పునరాగమును గురించి అనేక విషయములు సోదాహరణముగా వివరించిరి.

(సశేషము)

## సత్యయోగ సాధక మండలి, తెనాలి పేరు మార్పు

ఉగాది శుభముహూర్తమున, మా 'సత్యయోగ సాధక మండలి' నామమును, 'మాస్టరు సి.వి.వి. మిత్రమండలి' అని మార్చడమైనది.

స్థానికముగా అనేకములైన యోగ సమావేశములు ప్రాచుర్యములో నుండుట వలన, మా యోగ సమావేశమును 'మాస్టరు మిత్ర మండలిగా ప్రత్యేకించుటకు మిత్రులు ఈ నిర్ణయము తీసుకొనిరి.



C.V.V. (March).p65 Shreesai Graphics Finals 9

సత్యయోగ సాధక మండలిని కీ॥శే॥ వీరమాచినేని సంగమేశ్వర రావు గారు మారీసుపేటలో శ్రీ ఎమ్. భాస్కరరావు గారి గృహంలో ప్రతి నెల మూడవ ఆదివారము సమావేశము నిర్వహించిరి.

వారి అనారోగ్య కారణంగా, డా॥ నాగలింగం శివకుమార్ గారిని సమావేశములు నిర్వహించమనిరి. దాదాపు 15-20 మంది సాధకులు హాజరవటం జరిగినది.

ప్రారంభములో శ్రీ శివకుమార్ గారు జనరల్ ప్రేయరు చేసిన తరువాత, 5 ని॥ల తరువాత వ్యవధి లేకుండా బ్రీతింగు నెం. 28 హెల్తు ప్రేయరు చేయించుట జరిగినది. మిత్రులు సాధనలో ఎంతో బడలిక, అశాంతి అనుభూతి పొందారు. ఆ కారణముగా, మిత్రుల కోరిక మీద, జనరల్ ప్రేయరు మాత్రమే అనుసరించారు. సాధనలో చాలా మార్పు గమనించారు. మామూలుగా 30 ని॥లు, 45 ని॥లు సాధనలో వుండేవారు, ప్రశాంతముగా ఏకాగ్రతా భావముతో ఒక గంట కాలము ప్రేయరు పాటించటమే కాక, చాలామందికి నమస్కారము రావటం, మిత్రులకు తృప్తిని కలిగించినది.

ఈ అనుభవముతో ప్రతి ఆదివారము సమావేశమై, సాధన చేస్తే ఎన్నో అనుభవములు, సాధనలో పురోభివృద్ధి, అనుభూతి పొందగలమని మిత్రులు అభిప్రాయపడ్డారు. మాస్టరు వారే అన్ని ఏర్పాట్లు చేయగలరన్న విశ్వాసముతో వున్నారు.

మరు దినమే, శ్రీ కృష్ణారావు గారు, ఈ సంకల్పం ప్రారంభించిన మిత్రులు, వారికి సన్నిహితులు, కొత్తపేటలో క్రింద అపార్టుమెంటులో ఫైనాన్సు వ్యాపారం చేస్తున్న వారిని కలవటం, వారి క్రింద హాలును ప్రతి ఆదివారము సమావేశములు నిర్వహించుటకు ప్రతి ఫలాపేక్ష ఆశించక అంగీకరించటం జరిగినది.

మాస్టరు వారి సంకల్పం అని భావించాము. వారిని మిత్రులు కొనియాడి, కృతజ్ఞతాభి వందనలు తెలిపారు.

హాలును మిత్రులు అన్ని ఏర్పాట్లు, వసతులు చేసి, మాస్టరు సి.వి.వి., మదర్ సి.వి., ఎం.ఎన్. వారి ఫోటోలతో అలంకరించారు.

డా॥ నాగలింగం శివకుమార్ నిర్వహణలో ప్రార్ధనలు జరపటం, మిత్రులు పొందు సాధనలోని అనుభవములను, వారి సందేహములను ఒకరినొకరు గ్రహించటం జరుగుతున్నది.

ఇటీవల దివంగతులైన కీ॥శే॥ సంకా గుప్తాగారు యోగ మిత్రులు, సమావేశములకు శ్రద్ధగా హాజరవటమే గాక, వారి దైనందిన కార్యక్రమములు మాస్టరు వారే నడుపుతున్నట్లు భావించేవారు. మిత్రులు వారి పరిచయ విషయములతో, సంస్మరించి, వారి ఆత్మకు శాంతిని ప్రసాదించమని మాస్టరు గారిని కోరుతూ, ఘనంగా నివాళులర్పించారు.

***మాస్టరు సి.వి.వి. మిత్రమండలి,***

***తెనాలి.***



C.V.V. (March).p65 Shreesai Graphics Finals 10

## Make 'me' fit in this 'life'

మనము ప్రతిరోజూ చేసే జనరల్ ప్రాక్టీస్‌లో "make me fit to realise brahmam in this life" అని సంకల్పము చేయుచున్నాము. మన యోగములో చాలా పదములకు ప్రత్యేక అర్థములు కలవని మనకు తెలియును. పైన పేర్కొన్న వాక్యములో కూడా అలాంటి రెండు పదములు కలవు. అవి ఒకటి "Me" రెండవది "Life".

మనము చూచుచున్న సృష్టి అంతా not లెవెల్ అనగా సున్న లెవెల్‌లోనే ఉన్నది. '0' లెవెల్ పైన సృష్టి లేదు. సున్న లెవెల్‌లో పది గ్రేడులు ఉన్నందు వలన దానికి పైన ఇంకా లెవెల్స్ ఉన్నందున ఆ లెవెల్ మీద quotation అనే ఫోర్స్ పనిచేసి దానిని, 1. higher, 2. middle, 3. lower, అను విధముగా విభజించును. lower లో 1/4 qualities, middle లో, 3/4 qualities, higher లో పూర్తి qualities పని చేయును. lower లో కాని higher లో కాని సృష్టి చేయు మూల కారణములు లేవు. Middle నందు గల దానిలో మాత్రమే సృష్టికి కావలసిన నియమ పద్ధతులు సృష్టి తత్వములు ఉన్నవి. ఇది తన తనమును తగ్గించుకొనుచూ సృష్టి కార్యక్రమములో పనిచేయును. అందువలన దీనిని subtraction one అంటారు. lower one ను recurring one అంటారు. ఈ lower జన్మ పరంపర చేయును. Middle నుండి lower కు కావలసిన life wave తరంగములుగా lower నందు speed గా deposit అగును.

అగ్ని నుండి దాని వేడిమి వచ్చును. ఆ వేడి ఆ అగ్ని యొక్క సామర్థ్యము మీద ఆధారపడి ఉండును. అదే విధముగా Middle నందు గల 10 ఆత్మప్రమాణ life principles వాటి వాటి దారుఢ్య సామర్థ్యములతో తమ చుట్టూ తాము తిరుగుట వలన ఏర్పడిన వాటి వేగ ప్రకంపనలను విడుదల చేయుచుండును. ఈ ప్రకంపనల 'వడి'ని speed అంటారు. ఈ వడి (speed) బీజము ఏర్పడు lower గ్రహించి తనలో deposit గా ఇముడ్చుకొనును.

ఆ deposit ఉన్నంతవరకు lower పనిచేయును. lower యొక్క జన్మ స్మృతులు middle నందు పొరలు పొరలుగా నిల్వ ఉండును. భూమి యొక్క middle, మానవుని యొక్క middle, ఒకే లెవెల్‌లో ఉండును. మానవుని యొక్క middle గాని, భూమి యొక్క middle గాని, 3/4 quarter principle తో quarter wanting తో అనగా quarter principle కొరతతో సృష్టిని నడిపించుచున్నవి. ఈ సృష్టి కార్యక్రమమును middle నుండి కాక సంపూర్ణ not లెవెల్ అయిన higher నడిపించ వలయును. ఇది మన యోగ లక్ష్యము.

In this life అనగా ఈ middle పనిచేయుచున్న period అనగా ఇప్పుడు నడచుచున్న భూమి యొక్క ప్రస్తుత moulding లోనే ఈ యోగ లక్ష్యము అయిన నూతన మానవ నిర్మాణము పూర్తి కావలయునని సంకల్పించ వలయును.

ప్రస్తుతము ఈ సృష్టి 'not' లెవెల్‌లో జరుగుట లేదు. Semi లెవెల్ యొక్క decimal middle level యొక్క life principles సహాయముతో centi గా గల స్థూల స్థితిగా మాత్రము జరుగు



C.V.V. (March).p65 Shreesai Graphics Finals 11

చున్నది. Decimal నుండి semi లెవెల్‌కు, semi నుండి not లెవెల్ higher కు సృష్టి నిర్మాణ నియమములు ఎదగవలయును. ప్రస్తుతము సృష్టి నడచుచున్న decimal semi middle ను మన యోగ ప్రకారము "me" అంటారు. ఈ me లోనే అన్ని లెవెల్స్ యొక్క memory లు principles గా ఉన్నవి. ఈ me ని మన యోగ ప్రణాళికా సిద్ధాంత ప్రకారము తగిన దానినిగా చేయవలయును.

"Make me fit" అనే స్థితి పొందవలెనన్న దానికి కావలసిన జరుగవలసిన కొంత ప్రణాళిక కలదు. దీనిని మాస్టరు గారు mars regulations లో 335వ నామములో ఈ క్రింది విధముగా వివరించినారు.

మన system అయిన ఈ విశ్వ ప్రణాళికలో రూపు దిద్దుకొనుచున్న centi యొక్క స్థూల స్థితి నుండి '0' లెవెల్ వరకు గల అన్ని లెవెల్స్‌లో గల merrizona లెవెల్‌లోని ప్రాణధారల పాతములు, hint లెవెల్స్ నుండి వచ్చిన ఆజ్ఞలు, నాయకత్వ లక్షణములు, ఈ అశాశ్వత రూప స్థితిలో అంతర్భూతముగా గల మహా పరనిర్వాణ నుండి స్థూల స్థితి వరకు గల అన్ని లెవెల్స్‌లోని అశాశ్వత స్థితులను క్రమముగా క్షీణించునట్లుగా చేసి, చివరకు లేకుండా చేసి, అన్ని రకముల energy లుగా గల air లను లేకుండా చేసి, వివిధ గుప్తముగా నున్న స్థితులతో 'మానస'కు గల అన్ని లెవెల్స్‌లోని అనుసంధానములను లేకుండా బయటకు నెట్టివేసి, fit up, "make me fit" అనే స్థితిని పూర్తి చేయవలెను. దీనిని బట్టి 'make me fit' అనేది ఒక నియమావళి. ఇది ఒక ఎదగవలసిన స్థితి.

అదే విధముగా wet we me అని ఉన్నది. దీని అర్థము we అనే merryzona లెవెల్ me అనే దానిని జన్మ పరంపర అనే wet process ద్వారా తన స్థితికి చేరునట్లుగా "me" కి కావల్సిన mouldings ను ఇచ్చుచున్నది.

అనగా 'we' ఉన్న చోట 'me' ని గాని, 'me' ఉన్నచోట 'we' ని గాని మార్చుటకు వీలులేదు. అట్లు మార్చిన యోగపరమైన అర్థము మారిపోవును.

'0' లెవెల్‌లో pure memory ఉన్నది. Semi లెవెల్‌లో tric memory మాత్రమే ఉన్నది. అనగా ఈ సృష్టి అంతా tric memory తోనే ఏర్పడినది. Pure memory and unended speed from united life principle from '0' level can only generate permanent man formation. ప్రస్తుత రూపమునకు decimal లెవెల్ యొక్క middle నుండి వచ్చు వేగమును తట్టుకొను స్తోమత గాని దానిని ధరించి భరించగల stiffness గాని లేదు.

అందువలన "me" అనే చోట "we" గాని, "life అనే చోట "జన్మ" లేక birth అని గాని అనుట సమంజసము గాదు. ఇది గమనించి అర్థవంతముగా సాధన చేయవలయును.

## యోగ స్కూలు, పిడుగురాళ్ళ
## మే కాన్ఫరెన్స్ రిపోర్టు

మే 29, 30, 31 తేదీలలో, పిడుగురాళ్ళ యోగస్కూలులో ప్రార్థనా సమావేశములు జరిగినవి. అనేక ప్రాంతముల నుండి యోగ మిత్రులు హాజరయినారు. ఆ మూడు రోజులు, ప్రార్థనలలో 50 మందికి పైగా యోగ సాధకులు ఈ క్రింది



C.V.V. (March).p65 Shreesai Graphics Finals 12

ప్రార్థనలు చేశారు. మాస్టర్స్ ఎడ్జస్ట్‌మెంట్ కోర్సు, 'యం' కోర్సులో ఎన్నిక చేయబడిన కొన్ని ముఖ్యమైన ప్రార్థనలు, సిగ్నార్ కోర్సు, ప్లానెటరి ఫోర్సెస్ - సెవెన్ ఎడ్జస్ట్‌మెంట్స్, ఎర్త్ మౌల్డింగ్ ప్రిన్సిపుల్స్, మరికొన్ని స్పెషల్ ప్రేయర్స్ - ఎండలు చాలా తీవ్రంగా ఉండటం వల్ల ప్రతి కాన్ఫరెన్స్‌లో వలె సాయంత్రం గం॥ 4-00 నుండి గం॥ 5-00 వరకు ఏ ప్రార్థనలు చేయటానికి వీలు లేకపోయినది.

ఈ నెల 11వ తేదీన, పిడుగురాళ్ళ యోగ స్కూలులో 'యోగ లక్ష్యము' అనే అంశముపై 'యోగ వర్క్‌షాప్' (అవగాహనా సమావేశము) జరిగింది. ఇతర యోగ కేంద్రముల నుండి వచ్చిన పది పదిహేను మంది యోగమిత్రులు ఈ వర్క్‌షాపులో పాల్గొని, ప్రసంగించారు. ఈ ప్రసంగముల సారాంశమును, పిడుగురాళ్ల యోగ స్కూలు సెక్రటరి, జానపాటి నారాయణమూర్తి గారు, రోలర్ బ్లాక్‌బోర్డు సహాయముతో, 31వ తేదీ ఉదయం 10.00 గంటలకు సోదాహరణముగా సాధకులకు వివరించారు. ఆ రోజు రాత్రి గం॥ 8-30 ని॥లకు లోకకల్యాణము కొరకు శాంతి ప్రార్థనతో సమావేశము ముగిసింది.

*సెక్రటరి, యోగ స్కూలు, పిడుగురాళ్ళ*

***1-6-2008***

## MAY CALL DAY CELEBRATIONS, 2008
## VIJAYAWADA.

మే 29వ తారీఖున శ్రీ పి.పురుషోత్తం గారి ఆధ్వర్యంలో విజయవాడలోని వాసవినగర్‌లో నడుపబడుచున్న మాస్టర్ సి.వి.వి. యోగ సెంటర్ వారిచే మే కాల్ డే సమావేశములు

నల్లూరి సత్యనారాయణ మునిసిపల్ పార్కులోని ధ్యాన మందిరంలో వైభవంగా జరుపబడ్డాయి.

ఉదయం 6 గం॥లకి ప్రార్ధనతో సమావేశములు ప్రారంభ మయ్యాయి. షుమారు 100 మంది సాధకులు పాల్గొన్నారు. ప్రార్ధనా నంతరము గం॥ 6-45 ని॥లకు గురుదేవులు పురుషోత్తం గారి ప్రవచనం జరిగింది. శ్రీ గురుదేవులు ప్రవచనాన్ని ప్రారంభిస్తూ ఈ యోగంలో ప్రవేశించినపుడు మర్కట కిశోర న్యాయంగా ఉన్న మనము క్రమంగా మార్జాల కిశోర న్యాయంలోకి ఎలా మారతామో వివరించారు. మామిడి పండు గురించి ఎన్ని గంటలపాటు ఉపన్యాసాలను విన్నా దాని రుచిని తినటం ద్వారా మాత్రమే ఎలా ఆనందించగలమో, ఈ యోగంలోకి ప్రవేశించి సాధన మొదలుపెట్టాక ఆ ఆనందాన్ని అనుభవించటం ద్వారా మాత్రమే తెలిసికొనగలమని చెప్పారు.

పూజలు, వ్రతాలు, హోమాలు, సహస్ర నామ పారాయణము చేయటం వలన మనం కొంత కాలం పాటు ఆనందం పొందు గలిగినా, ఆధ్యాత్మికంగా మనం ఎంతవరకూ అభివృద్ధి చెందు తున్నామని మనలను మనం ప్రశ్నించుకోవాలి. ఈ యోగం ద్వారా మనం ఆ అభివృద్ధిని సాధించగలుగుతున్నాము అని మనకు అనిపించినపుడు, మనం పూజలు మొదలైనవి మానేశామని యితరులు చేసే వ్యంగ్య వ్యాఖ్యలని పట్టించుకొన వలసిన అవసరం లేదని మనకి అలాంటి ధైర్యాన్ని ఈ యోగం అందిస్తుందని తెలిపారు. అలా మనం అభివృద్ధి చెందే క్రమంలో



C.V.V. (March).p65 Shreesai Graphics Finals 13

గురువు పెట్టే అనేక పరీక్షలను తట్టుకుని నిలబడగలిగే సామర్ధ్యం మన కిమ్మని, ఆ మాస్టరు గారినే మనం ప్రార్ధించాలి. ఈ సందర్భంలో ప్రముఖ టిబెటన్ యోగి మిలారేపా జీవిత కధని సోదాహరణంగా వివరించారు. ధ్యానంలో ఏవైనా రూపాన్ని చూడటం కన్నా ఏ రూపాన్ని చూడకపోవటమే ఉన్నతమైన దశ అని తెలిపారు. ఈ రకంగా ఈ యోగసాధన ద్వారా అత్యున్నతమైన ఆధ్యాత్మిక స్థితి ఎలా అనుభవంలో తెలిసికొన వచ్చునో వివరించారు.

తర్వాత ఉదయం 7 గం॥ 30 ని॥లకు అల్పాహార కార్యక్రమం తర్వాత 9 గంటలకి మరల ప్రేయర్ జరిగింది. 9.30 ని॥ల నుండి 12 గం॥ దాకా యోగ సాధకులు తమ తమ అనుభవాలను యోగ మిత్రులతో పంచుకున్నారు. శ్రీ రమేష్ రాజు గారు మాట్లాడుతూ ఈ యోగంలో ప్రవేశించాక తనలో కలిగిన మార్పుల గురించి వివరించారు. తనలో ఉన్న rigidity perfection కోసం తాపత్రయం తగ్గిపోయాయని acceptance ద్వారా తన జీవితం మొత్తం మారిపోయిందని అన్నారు. ఇదివరకు తనను తెలిసిన వారు ప్రస్తుతం తనను చూస్తే నమ్మలేరని పునర్జన్మ ఎత్తినట్లుగా అనిపిస్తోందని తెలియచేశారు.

శ్రీమతి జయశ్రీ గారు మాట్లాడుతూ ప్రేమ యొక్క స్వరూపాన్ని, ఆనందాన్ని అనుభవపూర్వకంగా తెలుసుకుం టున్నానని మామిడి పండు రుచిని అనుభవ పూర్వకంగా ఆనందించినట్లుగా తాను ఆనందాన్ని అనుభవిస్తున్నానని

తెలిపారు. రవిశంకర్ గారు మాట్లాడుతూ గురువుగారు పరిచయం అయ్యాక తన depression నించీ ఎలా బయట పడినదీ గురువుగారు 2 + 2 = 6 అని అంటే దానినే నమ్మేటంతగా తాను వారిని ఎలా అనుసరిస్తున్నదీ, చెపుతూ అందరూ అలానే అనుసరించాలని తెలిపారు.

శ్రీ మహేష్ గారు తన అనుభవాలను వివరిస్తూ దుష్టశక్తులు తనను ఎలా బాధించినదీ, గుర్వనుగ్రహం అవి తనను ఎలా దరిచేరకుండా కాపాడినదీ వివరించారు.

శ్రీ వెంకట్రామయ్య గారు మాట్లాడుతూ తన లోపల మాస్టరుగారే ఉండి నడిపిస్తున్నట్లుగా తాను ఎలా experience చేస్తున్నదీ వివరించారు.

శ్రీమతి సరోజిని గారు మాట్లాడుతూ కుంభకోణంలోని యోగాలయంలో కూర్చుని ప్రార్థిస్తున్నట్లుగా, పదుగురితో కలసి గ్రూప్ ప్రేయర్ చేస్తున్నట్లుగా అనిపిస్తున్నదని తన సమస్యలన్నీ ఎప్పటికప్పుడు పరిష్కరింప బడుతున్నాయని చెప్పారు.

లక్ష్మిగారు ఏదో శక్తి చేత లాగబడినట్లుగా ఈ యోగంలోకి వచ్చానని చెప్పారు. గురువు గారి పరిచయం కలగటం గొప్ప అదృష్టం అనీ, నెగెటివిటీస్ చాలా అద్భుతంగా పోగొట్టబడ్డాయని తెలిపారు.

ఎన్. నాగేశ్వరరావు గారు మాట్లాడుతూ యోగంలో ఉన్నా కర్మను కొంతవరకూ అనుభవించక తప్పదని, కార్యకారణ సంబంధం మాయ యొక్క ప్రభావం మన మీద తప్పక



C.V.V. (March).p65 Shreesai Graphics Finals 14

